సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 20 మార్చి 2024 : పేజీలు 9

## సి అండ్ డి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి

- వంద శాతం జివిపి పాయింట్లను తొలగించాలి
- ఎంహెచ్ఓలను ఆదేశించిన కమిషనర్ రోనాల్డ్ రోస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో సి అండ్ డి వేస్టేజ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ రోనాల్డ్ రోస్ ఏ ఎం హెచ్ ఓ లను ఆదేశించారు. మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో జోనల్ కమిషనర్లు, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారులతో పారిశుద్ధ్య నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం,స్ట్రీట్ స్వీపింగ్ మిషన్స్ పర్యవేక్షణ, జివిపిల తొలగింపు, సి అండ్ డి వేస్టేజ్, తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. మిగతా 3లో

## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃరాబోవు పార్లమెంట్ ఏన్నికలను ఎంతో జవాబుదారితనంతో,పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత ఏన్నికల అధికారులు సమన్వయంగా పనిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హైదరాబాద్ పార్లమెంటరి నియోజకవర్గం నోడల్ అధికారులు,ఏ.ఆర్.ఓ.,డిప్యూటీ కమీషనర్లతో నిర్వహించిన ఏన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఏన్నికల సంఘం పార్లమెంట్ ఏన్నికలకు తగిన నోటిఫికేషన్ను జారీచేసిందని,అందుకుగాను ఏప్రిల్,18వ తేదిన గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుందని,ఏప్రిల్,25న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదిఅని ఆయన చెప్పారు. ఏప్రిల్,26వ తేదిన నామినేషన్ల పరిశీలన,ఏప్రిల్,29న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదిఅని, మే,13వ తేదిన పోలింగ్,జూన్,4వ తేదిన ఏన్నికల కౌంటింగ్,జూన్,6న ఏన్నికల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ -2024 హైదరబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఏన్నికల్లో అందరు కల్సికట్టుగా బాధ్యతాయుతంగా పారదర్శకంగా పనిచేసి,ఏన్నికలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మిగతా 3లో



# మిలాగ్రో నెక్స్ట్-జెన్ రోబోటిక్ క్లీనర్లను ఆవిష్కరించింది

## 2.0 లిడార్ నావిగేషన్ టెక్నాలజీ ప్రీమియం గ్రేడ్ బ్యాటరీలు వంటి 'అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉన్నాయి



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ :అమెజాన్ మిలాగ్రో వెబ్సైట్ ద్వారా కొనుగోలు చేయండి మిలాగ్రోలో ,మా కస్టమర్ల జీవితాలను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అభివృాఎద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని మిలాగ్రో హ్యూమన్టెక్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ గుప్తా అన్నారు.మా కొత్త బ్లాక్ క్యాట్ 23,ఐ మ్యాప్14 ,23 బ్లాక్ శ్రేణులతో, మేము అధునాతన రోబోటిక్స్, కృాఎత్రిమ మేధస్సు యొక్క శక్తిని ఫ్లోర్ క్లీనింగ్కు తీసుకువస్తున్నామన్నారు. ఈ ఉత్పత్తులు అత్యుత్తమ శుభ్రపరిచే పనితీరును అందించడమే కాకుండా అసమాన మైన సౌలభ్యం స్మార్ట్ హోమ్ ఇంటిగ్రేషన్ను అందిస్తాయి. మేము భారతదేశంలో రోబోటిక్ విప్లవంలో ముందంజలో ఉన్నందుకు గర్వపడుతు న్నామనీ తెలిపారు. ఆటోమేషన్కు సాధికారత కల్పించడం, మా వినియోగదారులను ప్రాపంచిక పనుల నుండి విముక్తి చేయడం. కొత్త మిలాగ్రో రోబోటిక్ ఫ్లోర్ క్లీనింగ్ శ్రేణులు కంపెనీ స్వంత ప్లాట్ఫారమ్ ., అమెజాన్, ఆఫ్లైన్లో క్రోమా రిటైల్ స్టోర్ల ద్వారా ఆన్లైన్లో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉన్నాయి. భారతదేశంలోని అన్ని ప్రధాన నగరా ల్లో విస్తారమైన పంపిణీ నెట్వర్క్. దేశవ్యాప్తంగా 100 సర్వీస్ సెంటర్లతో, మిలాగ్రో అసాధారణమైన కస్టమర్ సపోర్ట్ అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి కట్టుబడి ఉంది అని తెలిపారు

మిలాగ్రో హ్యూమన్టెక్, భారతదేశంలోని వినియోగదారుల రోబోటిక్స్ యొక్క స్వదేశీ బ్రాండ్, దాని సరికొత్త రోబోటిక్ ఫ్లోర్ క్లీనింగ్ సొల్యూషన్లను ప్రారంభించింది. ఐమ్యాప్ 23 బ్లాక్, ఐ మ్యాప్14, బ్లాక్ క్యాట్ 23..ఈ అత్యాధునిక ఉత్పత్తులు ఇంటెలిజెంట్ నావిగేషన్ స్మార్ట్ హోమ్ ఇంటిగ్రేషన్తో అత్యుత్తమ క్లీనింగ్ పనితీరును మిళితం చేస్తాయి. వినియోగదారు లకు ఫ్లోర్ క్లీనింగ్లో కొత్త స్థాయి పరిశుభ్రత, సౌలభ్యం సామర్థ్యాన్ని అందిస్తాయి. ఈ రోబోలు అన్నీ యాజమాన్య మిలాగ్రో సాఫ్ట్వేర్ అర్టి2 అర్

-రియల్ టైమ్ టెర్రైన్ రికగ్నిషన్ టెక్నాలజీతో అమర్చబడి ఉంటుంది అని తెలిపారు.



ఐ మ్యాప్ 23: ది అల్టిమేట్ రోబోటిక్ క్లీనింగ్ సొల్యూషన్ ఫ్లాగ్షిప్ సెల్ఫ్ క్లీనింగ్ ఐ మ్యాప్ 23 బ్లాక్ శ్రేణి, ఛ49,900 నుండి ధర మొత్తం హ్యాండ్స్ ఫ్రీ క్లీనింగ్ అనుభవాన్ని అందిస్తుంది. 4 లీటర్ల అతిపెద్ద డిస్పోజబుల్ డస్టిన్ బ్లాక్తో 70 రోజుల కంటే ఎక్కువ హ్యాండ్స్ ఫ్రీ క్లీనింగ్ను అందిస్తోంది. అల్టిమేట్ రోబోటిక్ 6వ సెన్స్ క్లీనింగ్ టెక్నాలజీతో. ఎలక్ట్రానిక్ వాటర్ ట్యాంక్తో ఈ పూర్తిగాస్వతంత్ర స్వీయ-నావిగేటింగ్ రోబోట్ 5 అంతస్తుల మ్యాప్ లను నిల్వ చేయగలదు, బహుళ అంతస్తులు, ప్రాంతాలలో అతుకులు లేకుండా శుభ్రపరచడాన్ని అనుమతిస్తుంది. అమెజాన్ మిలాగ్రో వెబ్సైట్ ద్వారా కొనుగోలు చేయండి. మిలాగ్రో బ్లాక్ క్యాట్ 23 రేంజ్: స్మార్ట్ క్లీనింగ్, సింప్లిఫైడ్ సరసమైన ధర రూ.16,990 ఆపై, బ్లాక్ క్యాట్ 23 శ్రేణి తాజా బ్లాక్ క్యాట్ -23 మోడల్ను కలిగి ఉంది. అధునాతన గైరోమ్యాపింగ్ టెక్నాలజీని ఉపయోగించి, ఈ రోబోటిక్ వాక్యూమ్ క్లీనర్ యాప్లో రియల్ టైమ్ క్లీనింగ్ ప్రోగ్రెస్ను చూపుతుంది 310 ఎంఎల్ ఎలక్ట్రానిక్ కంట్రోల్డ్ వాటర్ ట్యాంక్తో పూర్తి వెట్ మాపింగ్ సామర్థ్యాలను అందిస్తుంది. 2700 పిఎ చూషణ శక్తితో కూడిన జపనీస్ బ్రష్లెస్ మోటార్తో ఆధారితం, బ్లాక్యాట్-23 అసాధారణమైన శుభ్రపరిచే పనితీరును అందిస్తుంది, ధూళి, దుమ్ము పెంపుడు జుట్టును సులభంగా తీయడం. దాని 2600 ఎంఎఎచ్ శక్తివంతమైన బ్యాటరీ, బహుళ శుభ్రపరిచే మోడ్లు తెలివైన రోబోటిక్ 6వ సెన్స్తో 2 గంటల వరకు నాన్స్టాప్ రన్టైమ్ తో, ఈ రోబోటిక్ క్లీనర్ అవాంతరాలు లేని శుభ్రపరిచే అనుభవాన్ని అందిస్తుంది.

# యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదే

### - భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృషి చేయాలి

### - ఛాయా దేవి,సీపీఐ. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి



హైదరాబాద్ మేజర్ న్యూస్(సిటీ ప్రతినిధి): యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదేనని, భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృాఎషి చేయాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి పిలువునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు ఛాయా దేవి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రెండవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.

ఈ సందర్భంగా సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో ఎన్నో క్రీడలు అంతరించి పోతున్నాయని వాటిని గుర్తించి కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిరు ప్రాయంలోనే పోరాడి వీరమరణం పొందారని అటువంటి భగత్ ఆశయ సాధన లో నేటి యువత పాటుపడాలని వారు అన్నారు. భగత్ కలలుగన్న అవినీతి, అక్రమాలు, దోపిడీ లేని సమసమాజ స్థాపనకు నేటి యువత నడుం బిగించాలని వారు ఉద్ఘాటించారు. కానీ నేడు దేశంలో అవినీతి, అక్రమాలతో కూడిన రాజకీయాలు సమాజాన్ని, రాజ్యాంగ వ్యవస్థ లను ధ్వంసం చేసేలా ఉన్నాయని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తులు మాత్రమే అనేలా అపహాస్యం చేసేలా ఉన్నాయని, సేవ చేయాలనే యువత ఆలోచనలను నేటి పాలకులు కుతంత్రాలతో నాశనం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులలో ఆర్థిక అరాచకాలు,నేరాలు చేసిన వారే ఉన్నారని ఇది మన దేశ భవిష్యత్ కు పెను ప్రమాదమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలోజు లక్ష్మణ్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, కళ్యాణ్, అనిల్, మహేష్, లతో పాటు 12జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడుగా ఎండి మౌలానా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మోయిజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మోయిజ్ మౌలానను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌ను సత్కరించిన జి.ఎస్.ఐ. ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యులుగా వడ్డేపల్లి రాంచదర్‌ను కేంద్ర ప్రభుత్వంను నియమించిన నేపథ్యంలో నగరానికి విచ్చేసిన వడ్డేపల్లి రాంచందర్‌ను డైరెక్టర్ నేషనల్ కమీషనర్ కార్యాలయంలో ఆల్ ఇండియా జియోలోజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఏస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదరన్ రీజియన్ చైర్మన్ ఆదర్ల మహేష్, రీజినల్ సెక్రెటకి మధిర సత్యనారాయణల ప్రతినిధి బృందంకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బి. ఆనంద్‌కుమార్,బి.లింగ్య,ఆర్.అరుణ్‌కుమార్,ఎన్.టి. బాబు, విట్టల్,నేషన ల్ కమీషన్ డైరెక్టర్ సునీల్‌కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జితేందర్‌రెడ్డికి మంతెన శ్రీనివాసరాజా అభినందనలు

### -స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన 'నలంద' విద్యాసంస్థల చైర్మన్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వ క్రీడల సలహాదారుగా, న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమితులైనందుకు సీనియర్ రాజకీయ నాయకులు జితేందర్‌రెడ్డికి 'నలంద' విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాసరాజా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా జితేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజాతోపాటు పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ హరిహర క్షేత్రంలో 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: ఎల్బినగర్ నియోజకవర్గం డిఫెన్స్ కాలనీలో వున్న శ్రీ హరిహర క్షేత్ర ఆయ్యప్ప స్వామి దేవాలయం నేటి నుంచి 24 బుధవారం వరకు నిర్వహించే 13వ వార్షిక బ్రహ్మోత్సవ ఉత్సవాల కు ఆలయం విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి కృాఎపకు పాత్రులు కావాలని దేవాలయ వ్యవస్థాపకులు, చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మదుసుదన్ రెడ్డి కోరారు. హంపీ పీఠాధిపతి విరూపాక్ష విధ్యాభారతి స్వామి పర్యవేక్షణలో 13యేళ్ళ క్రితం నిర్మాణానికి శ్రీ కారం చుట్టుకొని దినదినాభి వృాఎద్ధి చెందుతూ నేడు భక్తుల అయ్యప్ప స్వామి శరణుఘోషతో విరాజిల్లుతుంది. పూజలో పాల్గొనే దంపతులు సాంప్రదాయ దుస్తులను దరించవచ్చని ఆలయ కమిటీ వారు తెలిపారు.

# సి అండ్ డి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... ఎస్ డబ్ల్యూ జి కార్మికుల హాజరును పర్యవేక్షించాలని, శానిటేషన్ వర్కర్ల హాజరుకు సంబంధించి మొబైల్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టం అమలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిన్ పాయింట్ ప్రోగ్రాం చేయాలని, స్వీపింగ్ యంత్రాలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఊడ్చిన చెత్త ను వేసేందుకు నల్లటి కవర్లు ఉపయోగించాలి నిర్ణీత చెత్త సేకరణ పాయింట్లను గుర్తించాలని సూచించారు. చెత్త సేకరణ పాయింట్ రూట్ ప్లాన్ వేయడంతో పాటు రాంకీ వాహనాలతో టై అప్ చేయాలన్నారు. రోడ్లపై చెత్త వెయ్యకుండా బోర్డులను ప్రదర్శించాలని తెలిపారు. వీధి వ్యాపారులు/ షాప్స్ వారు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధించాలన్నారు. మార్కెట్ వ్యర్థాల సేకరణకు వీధి వ్యాపారులు, వాణిజ్య దుకాణాల యజమానులకు స్వచ్ఛఆటో ట్రాలీలతో టై అప్ చేయాలని సూచించారు. సి అండ్ డి వ్యర్థాలను అక్రమంగా డంపింగ్ చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రక్ ఆపరేటర్లతో సమావేశాలు నిర్వహించాలని, టోల్ ఫ్రీ నెంబర్, మొబైల్ అప్లికేషన్ లకు సంబంధించి పౌరులకు, ట్రక్ ఆపరేటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని పలు ఏరియాలలో నిర్మాణాలు చేపడుతున్న వారు నిర్మాణ మెటీరియల్ ను రోడ్డుపైనే వేస్తున్నారని, అలాంటి వారికి జరిమానా విధించాలని, తిరిగి అదే విధంగా చేస్తే మెటీరియల్ ను సీజ్ చేయడం తో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయాలన్నారు. నిర్మాణ సామాగ్రి లోపల పెట్టుకుని చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీవిపిలను సక్రమంగా ఎత్తివేతకు సరైన ప్రణాళిక చేయాలని, జోనల్ స్థాయిలో అదనపు వాహనాలను అందించాలని, వాహనాలను ట్రాక్ చేయాలని తెలిపారు. అన్ని మురికి వాడల్లో ఎస్ఎల్ఎఫ్ లతో అవగాహన కల్పించాలని, బల్క్ వేస్ట్ జనరేటర్లను పునరుద్ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరిష్, చంద్రకాంత రెడ్డి సునంద, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ జోనల్ కమిషనర్ లు రవి కిరణ్, హేమంత్ బోర్కడే, అభిలాష్ అభినవ్, వెంకన్న పి డి సౌజన్య, స్వేచ్ఛ భారత్ పి డి భారత్ కుమార్ ఏ ఎం హెచ్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...**

ఏన్నికల్లో ఏ సమయంలో ఏం చేయాలనే స్పష్టమైన అవగా హన కలిగినప్పుడే,ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించవచ్చుని, ఏన్నికల నిర్వ
ా ణ ల ో న ా వ ి న ే ష న ్ , వ ్ య న ్
పవర్,ట్రైనింగ్,మెటీరియల్,ట్రాన్స్‌పోర్ట్,టెక్నికల్,ఈ.వి.ఎం.,ఎం.సి.సి. ఎక్స్‌పెండిచర్ మేనేజ్‌మెంట్,పోస్టల్ బ్యాలెట్ పేపర్ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉంటే సజావుగా ఏన్నికలు నిర్వహించవచ్చున్నారను. ఏ.ఆర్.ఓ.లు,తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు,టాయిలెట్స్, కరెంట్, కుర్చీలు,టెబుళ్ళు,లైటింగ్,సానిటేషన్ తదితర వసతులు తనిఖీ చేయాలన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు,సెగ్మేంట్‌లో ఏక్కడ ఏర్పాటు చేయాలని గుర్తించాలన్నారు. సెగ్మెంట్ వారిగా నిరంతరాయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, ప్రతి రోజు సాయంత్రం 6.00 గంటలకల్లా నివేదికలు పంపాలని, తన అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్స్ విడిచి వెళ్ళకూడదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నోడల్ అధికారులు, ఏ.ఆర్.ఓ.లు,డి.సి.లుఉ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్ లో ని అవెన్యూ పార్క్ లో జరుగుతున్న నిర్మాణ పనులని మంగళవారం కార్పోరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పరిశీలించారు,ఈ సందర్భంగా పనులు ఏవిధంగా జరుగుతున్నాయో అధికారులతో ఫోన్ లో మాట్లాడి తెలుసు కోవటం జరిగినది .అనంతరం కార్పొరేటర్ స్వర్ణరాజ్ మాట్లాడుతూ పార్క్ ప్రజలకి ఏవిధంగా అందించారో అదేవిధంగా శుభ్రం గా ఉంచుకోవాలని ప్రజలకి కోరటం జరిగినది . ఈ లాంటి పార్క్ కాప్రా డివిజన్ట్ లో ఇంకా ఇలా మన కాప్రా లో ఎన్ని పార్క్ లు వున్నా కాలనీ లు ఉన్నాయో ఒకసారి ఇక్కడికి వొచ్చి చూసి వారు కూడా ఇలా చేసుకోవడానికి ముందుకురావాలని ఇలా అన్ని పార్క్ లు అభివృఎద్ధి చేసుకుందమని కార్పొరేటర్ చెప్పడం జరిగినది ..ఈ కార్యక్రంలో కాప్రా మాజీ వార్డ్ మెంబర్ పవన్ , మచ్చ శ్రీకాంత్ గౌడ్ , నాయకులు రిజవాన్ ఖాన్ పాల్గొన్నారు.

# పర్యాటకుల్ని ఆకర్షించేందుకు హెలీ టూరిజంను ప్రవేశపెట్టిన కేరళ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : దేశీయంగా ఉన్న పర్యాటకుల్ని పెంచేందుకు ఎప్పటికప్పుడు అద్భుతమైన చర్యల్ని తీసుకుంటుంది కేరళ టూరిజం. అందులో భాగంగా గతంలో కేరవన్ టూరిజం ప్రవేశపెట్టింది. ఇప్పుడు తాజాగా హెలీ టూరిజంను ప్రవేశ పెట్టబోతోంది. దీనిద్వారా 2024లో కేరళ టూరిజాన్ని సరికొత్త వుంతలు తొక్కిస్తూ రాష్ట్రంలోని అన్ని గమ స్థానాలను కలపాలని నిశ్చయించుకుంది. ఈ హెలీ టూరిజానికి 'స్కై ఎస్కేప్స్'గా నామకరణం చేశారు. ఈ ప్రాజెక్ట్ ను మూడు దశాబ్దాల క్రితం రాష్ట్రానికి హౌస్‌బోట్‌ల పద్ధతిలో గేమ్‌చేంజర్‌గా సెట్ చేశారు. అప్పటినుంచి దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటకుల్ని ఆకర్షిస్తూనే ఉందని అన్నారు కేరళ పర్యాటక మంత్రి పి.ఎ. మహ్మద్ రియాస్. "దేశంలో సమగ్ర హెలీ టూరిజం పాలసీని తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా కేరళ నిలిచింది. హెలికాప్టర్ సర్వీస్ ప్రొవైడర్లు అందించే ట్రావెల్ ప్యాకేజీల వివరాలను అందించేందుకు మైక్రో–సైట్ ను ఏర్పాటు చేశారు. ఒకే ట్రిప్‌లో వివిధ గమ్యస్థానాలను సందర్శించాలనుకునే పర్యాటకులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనిద్వారా రాష్ట్రాన్ని ఇంటర్–కనెక్టడ్ టూరిజం హాట్‌స్పాట్‌గా మార్చేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు శ్రీయాస్. కొత్త ఏడాదిలో, రాష్ట్రంలో దేశీయ పర్యాటకుల సంఖ్యను మరింతగా పెంచేందుకు కావాల్సిన మార్కెటింగ్ వ్యూహాన్ని మేము రూపొందించాము, అని అన్నారు మంత్రి. ఈ సందర్భంగా కేరళ టూరిజం సరికొత్త క్యాంపెయిన్ ప్రచారాన్ని మొదలుపెట్టింది. కోల్పోయిన సమయాన్ని వునరుద్ధరించుకోండి. కేరళ కోసం రెడీ అవ్వండి – ఇదొక్కటే కాదు గతంలోనూ, ఇప్పుడు కేరళ టూరిజం చేసే వినూత్న ప్రచారాలకు కేరళ టూరిజం ప్రతిష్టాత్మకమైన గోల్డ్ అవార్డును కూడా గెల్చుకుంది. ఇక కేరళ రాష్ట్రం భౌగోళికంగా పర్వతాలు, నదులు, బీచ్‌లు మరియు కాలువల సవాళ్లతో కూడిన సమ్మేళనాన్ని కలిగి ఉంది. అందువల్ల ఈ విభాగంలో అపారమైన అవకాశాలను ఎప్పుడూ ఉన్నాయి. అందుకే రాబోయే రోజుల్లో పెద్ద అడ్వెంచర్ టూరిజం ఈవెంట్‌లు కూడా రాబోతున్నాయనని చెప్పారు మంత్రి.



డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని సృఎష్టించడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొత్త జంటలను ఆకర్షించడం, పర్యాటకం మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థలను పరివుష్టం చేసుకోవడం కోసం ప్రభుత్వం అన్నివేళలా కట్టుబడి ఉంది. అందుకోసం కావాల్సిన అన్ని చర్యలను తీసుకుంటుంది అని అన్నారు కేరళ పర్యాటక శాఖ కార్యదర్శి కె బిజు. ఈ సందర్భంగా కేరళ టూరిజం డైరెక్టర్ పి బి నూహ్ ఐఎఎస్ మాట్లాడుతూ..., కేరళ టూరిజాన్ని సరికొత్తగా వునరిద్ధరించి సరికొత్త గమ్యస్థానాలను పరిచయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అంతేకాకుండా వినూత్న టూరిజం సర్క్యూట్‌లను సృఎష్టించడం, మౌలిక సదుపాయాల అభివృఎద్ధి, సామర్థ్య నిర్మాణ ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టడం లాంటివి ఎప్పటికప్పుడు చేస్తూనే ఉంటాం. అందుకే మా టూరిజం బాధ్యతాయుత పర్యాటకంగా అవార్డులు గెల్చుకుంటూనే ఉంటుంది. గ్రామ జీవితాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు మరియు మెరుగైన కనెక్టివిటీని నిర్ధారించడానికి ఇది ఉపయోగపడుతుంది. అక్టోబర్ నుండి మార్చి వరకు కేరళను సందర్శించేందుకు ఉత్తమ సమయం అని అన్నారు పి బి నూహ్ మాట్లాడుతూ, హౌస్‌బోట్‌లు, కారవాన్ బసలు, ప్లాంటేషన్ సందర్శనలు, జంగిల్ లాడ్జీలు, హోమ్‌స్టేలు, ఆయుర్వేద ఆధారిత వెల్‌నెస్ సొల్యూషన్‌లు వంటి పర్యాటకులకు వివిధ అనుభవాలను కలిగి ఉండటం రాష్ట్ర ప్రత్యేకత అని అన్నారు. పచ్చని కొండలకు ట్రెక్కింగ్‌తో సహా పలు సాహస కార్యకలాపాలు మరియు గ్రామీణ ప్రాంతాల వాకింగ్ లు కూడా పర్యాటకుల్ని విశేషంగా ఆకట్టుకుంటాయని చెప్పారు ఆయన.

# అధిక శబ్దాలను సృష్టించే సైలెన్సర్లను వాహనాలకు అమర్చడం నేరం : బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్

బంజారాహిల్స్, మేజర్ న్యూస్ :అధిక శబ్దాలను సృఎష్టించే సైలెన్సర్లను వాహనాలకు అమర్చడం చట్టరీత్యా నేరం అని బంజారా హిల్స్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుచోట్ల ప్రత్యేక డ్రైవరు నిర్వహించి అధిక శబ్దాలను సృఎష్టిస్తున్న బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఉన్నత అధికారుల సూచన మేరకు ఈ ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అధిక శబ్దాలు వచ్చే బైక్ లపై తిరగవద్దని పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.



# అవినీతి రహిత సమాజమే వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా లక్ష్యం : రాష్ట్ర అధ్యక్షులు రాయబడి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :శ్రమ దోపిడి రహిత సమాజం నుండి ప్రపంచ మానవాళిని విముక్తి చేయడమే వర్కర్స్ పార్టీ లక్ష్యమని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయ బండి పాండురంగ చారి అన్నారు.మంగళవారం రోజున కొత్తపేట గ్రేటర్ హైదరాబాద్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో వర్కర్స్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాయబండి హాజరై ప్రసంగిస్తూ సమాజంలో అవినీతి లేని సమాజాన్ని ఏర్పాటు చేయాలని కార్మిక కర్షక రాజ్యాధికారాన్ని సాధించే దిశగా పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వర్కర్స్ పార్టీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పూజారి శ్రీను ప్రసంగిస్తూ రంగారెడ్డి జిల్లాలో అన్ని మండలాల్లో కమిటీలు వేసి నిర్మాణాన్ని బలోపేతం చేస్తామని సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇస్మాయిల్ ను వర్కర్స్ పార్టీ ఆర్కే పురం డివిజన్ కన్వీనర్ గా, దండు నిరంజన్ ను చైతన్యపురి డివిజన్ కన్వీనర్ గ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

**IN THE COURT OF THE HON'BLE-JUNIORCIVIL JUDGE:**
**R.R. DISTRICT. AT: HAYATHNAGAR.**
O.S.NO. 194OF 2024.
Between:
MuddhangulaVenkatamma & others .....Plaintiffs
And
The Tahsildar Hayathnagar Mandal& another ... Defendants
To,
All Concerned ... Defendant No.2
Please take notice that the Plaintiffs have filed the above suit against you and another, to declare them as the Legal Heirs of the deceased Muddhangula Ramulu s/o Late Kistaiahand consequently to declare them as the absolute owners and possessors of half of the suit schedule property being the legal heirs of deceased Muddhangula Ramulu s/o Late Kistaiah.The above suit is posted to 15-04-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 15-04-2024, at about 10.30 A.M. either in person or through an Advocate,failing which the matter will be decided as per law. Hence this notice.
SCHEDULE PROPERTY
All that part and parcel of House bearing No.4-11-44/1, constructed on Plot No.12, admeasuring 200 sq. yards or 167.2 sq. meters, having Plinth area of 540 Sft in Sy.Nos.209,210(P), 215 and 217, situated at Anmagal Hayathnagar village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, Telangana State and bounded by:NORTH: Plot No.11m SOUTH : Plot No.13, EAST: Plot No.5, WEST:25' wide Road
(BY ORDER OF THE COURT)
Dt: 18-03-2024
Hayathnagar.
M/s.**HEMANTH PRAVEEN KUMAR**
Advocate& Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad,
Counsel for the Plaintiffs.

## కానిస్టేబుల్ నుంచి అదనపు సి.పి.లతో నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః‌లోక్‌సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్‌కు జారీ చేసిన నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మంగళవారం ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి నగర పోలీస్ విభాగంలోని కానిస్టేబుల్‌నుంచి అదనపు పోలీస్ కమీషనర్‌వరకుగల అధికారులతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రవర్తనా నియామవళి అమలులో ఉందని, ఏదైనా ఉల్లంఘున జరిగితే,వారిమీద చట్టపరమైన నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఉచిత నగదు,మధ్యం,మాదక ద్రవ్యాలు,పంపిణీ మొదలైన వాటికి సంబంధించిన ఏన్‌ఫోర్స్‌మెంట్ పనిని మెరుగపర్చడం,స్వాధీనం చేసుకోవడం,పెండింగ్‌లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు.లను అమలు చేయడం,ఎన్నికలు ముగిసేవరకు లైసెన్స్ పొందిన ఆయుధాలను తీసుకెళ్ళడాన్ని నిషేదించాలని కమీషనర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన వివిధ అనుమతులకోసం సువిధ పోర్టల్‌లో రాజకీయ పార్టీలనుంచి స్వీకరించిన దరఖాస్తులను గడువులోగా క్లీయర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందరు భారత ఎన్నికల కమీషన్‌కు డిప్యూటేషన్‌కింద పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. అక్రమంగా నగదు మద్యం,ప్రవాహానికి అడ్డుకట్ట వేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు పనిచేస్తున్నాయని,లైసెన్స్ పొందిన ఆయుధాలకు సంబంధించి,అన్ని ఆయుధాల లైసెన్స్‌లను పరిశీలించి,ఆయుధాలను డిపాజిట్ చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకోడానికి స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. నగదు స్వాధీనం కేసులను పరిష్కరించడానికి అప్పిలేట్ ఆథారిటీగా డి.ఈ.ఓ.,హైదరాబాద్ ద్వారా జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేశామని, రూ.10లక్షల కంటే ఏక్కువ నగదు స్వాధీనం చేసుకున్నట్లయితే ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. అంతేగాకుండా గత ఏన్నికల సమయంలో గుర్తించిన వివిధ ఎం.సి.సి. ఉల్లంఘనల గురించి గుర్తు చేస్తూ ఎం.సి.సి.ని ఉల్లంఘించకుండా ఉండమని రాజకీయ పార్టీలకు,అభ్యర్థులకు,స్టార్ క్యాంపెయినర్‌లకు తగిన సలహాకూడ జారీ చేశామని ఆయన తెలిపారు. వాహనాల ఆంక్షలు,లౌడ్ స్పీకర్‌లు,కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్య,బారికేడ్‌ల ఖర్చు మొదలైన వాటిపై సంబంధిత అభ్యర్థి,రాజకీయ పార్టీ భరించవల్సి ఉంటుందన్నారు. త్వరలో అన్ని డి.ఆర్.సి. తనిఖీ చేయడానికి హైదరాబాద్ డ.ఈ.ఓ.తోకల్సి సంయుక్త పర్యటన చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 18 సరిహద్దుల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని, నగదు,మద్యం మొదలైన వాటి తరలించడం,నిరోధించడానికి ఇంటర్ కమీషనరేట్ సరిహద్దుల్లో చెక్ పోస్టులు పనిచేస్తున్నాయన్నారు. నగరంలో 6 సి.ఏ.పి.ఎఫ్.,5 సి.ఐ.ఎస్.ఎఫ్.,01 సి.ఆర్.పి.ఎఫ్. కంపెనీల సిబ్బంది ఇంటర్ కమీషనరేట్ చెక్‌పోస్టులు, వాహన తనిఖీలు, ఫ్లాగ్ మార్చ్‌లు,నాకా బందీలవద్ద విధులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సేకరణను వేగవంతం చేయాలని,ఏన్‌ఫోర్స్‌మెంట్ వర్క్,సీజర్‌లను మెరుగుపరచాలని,పునరావృత నేరస్థులుపాత హిస్టరీ రౌడీషీటర్లు,మతపరమైన నేరస్థులు, మునుపటి ఏన్నికల్లో నేరాలకు పాల్పడిన వారిపైకూడా బైండ్‌ఓవర్ చేయాలని వీడియో కాన్ఫరెన్సద్వారా అందరికి నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి దిశా,నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సి.ఏ.పి.ఎఫ్.,సి.ఐ.ఎస్.ఎఫ్.,సి.ఆర్.పి.ఎఫ్. అధికారులు, సిటీ పోలీసు అధికారులతో ఇంటరాక్షన్ నిర్వహించారు.

## మెట్టు సాయి కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ఫిషర్ కార్పొరేషన్ కో–ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ ఛైర్మన్ గా మెట్టు సాయికుమార్ నియమితులయ్యారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా ఆధ్వర్యంలో మెట్టు సాయి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకె అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టింకు, ప్రదీప్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులకు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అదుపు లేకుండా పోయింది. డివిజన్ పరిధిలోని ఫ్రైడే మార్కెట్ శ్రీనివాస్ నగర్ వెళ్లే దారిలో గాడ్స్ పవర్ జిమ్ పక్కనే పాత నిర్మాణంపై ఎటువంటి అనుమతులు లేకుండా అధికారుల కళ్ళుగప్పి రెండు అంతస్తులు వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణంపై అధికారులు వెంటనే చర్యల తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 31న ముదిరాజ్ బంధు గణ పరిచయ వేదిక

**- పరిచయం మాది- పరిశీలన మీది - మూడేళ్లుగా ఉచిత సేవలు - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వసంత ముదిరాజ్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : పెరిగిన జనాభా కనుగుణంగా జీవిత పోరాటం లో పక్కింటి వారి పరిచయాలు దూరమవుతున్న వేళ బాధ్యతగా నిర్వహించే పరిచయ వేదికలు ఒకే చోట చేరి బంధువులుగా మారటానికి దోహాద పడతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వసంత అన్నారు. ఈనెల 31 ఆదివారం సికింద్రాబాద్ లోని సీతాఫల్ మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ముదిరాజ్ కుటుంబ సభ్యుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. పిల్లల భవిష్యత్తు ప్రణాళిక కోసం ఎదురుచూసే తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశం అని అన్నారు. ఇప్పటికీ తన పరిధిలో వివాహ సంబంధాల కోసం సంప్రదించిన వారికి తన వంతు బాధ్యతగా పరిచయాలు చేయించినందుకు ముదిరాజ్ బిడ్డగా గర్విస్తున్నానని పేర్కొన్నారు. గత 3 సంవత్సరాల నుండి ఉచిత సేవలు అందిస్తుంది. (అఫ్ లైన్లో, ఆన్లైన్లో) ఇప్పుడు ముదిరాజువధూవరుల వివాహ పరిచయ వేదిక ను శ్రీకారం చుడుతోందన్నారు.డిగ్రీ, పీజీ, సాఫ్ట్వేర్ డాక్టర్, ఇంజనీర్, ప్రభుత్వ, బిజినెస్, ఎన్ఆర్ఐ మొదలగు ముదిరాజు పెండ్లిసంబంధాలు అన్వే షించే వారికి తగిన అభిరుచులకు అనుగుణంగా సంబంధాలు కుదర్చ డంలో నమ్మకమైన సంస్థ. పరిచయ వేదికలో పాల్గొన దలచిన వారు ముందుగా ఫోటో, బయోడేటా ల తో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు .500/- లు చెల్లించి పేరు నమోదు చేసుకోవలన్నరు. పూర్తి వివరాల కోసం 9603488511 నెంబర్ ను సంప్రదించి పూర్తి వివరాలు పొందాలని కోరారు.

# సాహెబ్‌నగర్ సర్వే నెం. 125లో కబ్జాకు గురైన రాచకాలువ

**▶▶ కాలువ స్థానంలో నిర్మాణాలు - కాలనీ వాసుల ఫిర్యాదు ▶▶ కాలువను పరిశీలించిన అధికారులు**

**▶▶ కాలువ ఎక్కడుందో తేలే వరకు నిర్మాణం ఆపాలని అధికారుల ఆదేశం**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసాగు భూములకు, గ్రామాలలో వరద నీరు సాఫీగా వెళ్లి పోవడానికి ఉపయోగపడే కాలువలు నేడు మాయమవుతున్నాయి. సాగు భూములు సైతం నివాస యోగ్యాలుగా మారుతున్నాయి దీంతో కాలువలను భూ బకాసురులు మాయం చేస్తున్నారు. అందులో భాగంగానే నగర శివారు ప్రాంతమైన జిహెచ్ఎమ్‌సి ఈస్ట్‌జోన్ పరిధిలోని సాహెబ్‌నగర్ కలాన్ రెవిన్యూ పరిధిలోని 125 సర్వే నెంబర్‌లో ఉన్న ఏళ్ల నాటి రాచకాలువను కొంత మేర భూ బకాసురులు కబ్జా చేశారు. కాలువను మాయం చేసిఅక్కడ కాలువ లేదు రోడ్డు మాత్రమే ఉందంటు కాలనీల వాసులను అధికారులను నమ్మిస్తున్నారు. దీంతో ఖంగుతున్న కాలనీ వాసులు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. మొదట తమది కాదంటే తమది కాద ని తప్పించుకున్న అధికారులు కాలనీ వాసులు, స్తానిక రైతులు వత్తిడి మేరకు రెవిన్యూ, ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి రాచకాలువను పరిశీలించారు. సర్వే నె ంబర్ 125లోని పలు వ్యవసాయ భూముల ప్రాంతంలో ఉన్న రాచకాలువ భవన నిర్మాణం సాగుతున్న ప్రాంతంలో మాత్రం కాలువ మాయం కావడం పట్ల అధికారులు ఆశ్చర్యానికి గురాయ్యారు. అవతల, ఇవతల ఉన్న కాలువ మధ్యలో లేకుండా పోవడం పట్ల వారు అవాక్కయ్యారు. మధ్యలో మాయమైన రాచకాలువ ఎక్కడ నుంచో ఉందో తెలుసుకునేందుకు పూర్తిగా విచారన జరిపిస్తామని, అంతవరకు రాచకాలువ స్థానంలో అక్రమ నిర్మాణాలుజరుగుతున్నాయని కాలనీ వాసుల ఆరోపిస్తున్న సదరు నిర్మాణాన్ని నిలిపి వేయాలని ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు సదరు భవన నిర్మాణదారుడిని ఆదేశించారు. సర్వే నెంబర్ 125లో రాచకాలువను మాయంచేసి అక్రమ నిర్మాణం సాగిస్తున్నారన్న కాలనీ వాసుల ఆరోపణ నిజమని తేలితే సదరు నిర్మాణం పై తగిన చర్యలుతీసుకుంటామని అదికారులు తెలిపారు. గ్రామ మ్యాప్‌ఆదారంగా సర్వే చేసి నాలా మార్కింగ్ చేస్తామని సర్వేయర్ జ్యోతి తెలిపారు. రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల విచారణ తర్వాత సదరు నిర్మాణం అక్రమమని తేలితే తక్షణమే కూల్చి వేస్తామని ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి పావని తెలిపారు. రాచకాలువ విషయంతేలే వరకు నిర్మాణాన్ని ఆపేయాలని భవన యజమానికి ఇరిగేషన్ ఎఇ నాగరాజు సూచించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రాచకాలువ కబ్జా – కాలనీ అధ్యక్షులు అధికారుల నిర్లక్ష్యం మూలంగానే సర్వే నెంబర్ 125లో రాచకాలువ కబ్జాకు గురైందని స్థానిక కాలనీ అధ్యక్షులు నందకిషోర్ అరోపించారు. కొన్నినెలల క్రితం కొంత మంది భూమిని చదును చేస్తు కాలువను కూడా పూడ్చి వేషారని ఈ విషయాన్ని రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు తెలిపానా పట్టించుకోలేదని ఆయన వాపోయారు. కాలనీ లే అవుట్‌లో లేని ప్లాట్లకు టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మాణ అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే రాచకాలువ కబ్జాకు గురైందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ జరిపి రాచకాలువను పునరుద్దరించాలని కాలనీ వాసులు, స్థానిక రైతులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## భక్తుల కోసం గుడిలో మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేయాలి : ఎమ్మెల్యే వివేకానంద





జీడిమెట్ల మేజర్ న్యూస్ :ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, భక్తుల కోసం గుడిలో మరిన్ని సౌకర్యాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందించి, రాబోయే రోజుల్లో ఆలయానికి ఓ ప్రత్యేక స్థానం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద నూతన ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 132 జీడిమెట్ల డివిజన్ ప్రసూన్న నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు, శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం దేవాలయ నూతన పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసూన్న నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను అన్నింటిని మీరు పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘానికి ముందుగా శుభాభినందనలు తెలిజేశారు. రానున్న రోజుల్లో కాలనీ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసూన్న నగర్ నూతన సంక్షేమ సంఘ అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి సిద్దులు గౌడ్, కోశాధికారి జి.రమేష్, సభ్యులు ఆర్.సుబ్బారావు, కె. నాగేంద్రబాబు, శ్రీ కోదండ రామాలయం దేవాలయ నూతన పాలకవర్గం అధ్యక్షులు జి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి నాగ చంద్రారెడ్డి, కోశాధికారి మద్దిలేటి, సభ్యులు సీ.కే.ఆశ, యు. సుజాత, శైలజ, జే. నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభ కార్యాలకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వానాల వెల్లువ





దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు మంగళవారం శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శుభకార్యాలు గృహప్రవేశాలు, వివాహాలు, మల్లన్న జాతరకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## అర్హుడైన ప్రతీ దళిత విద్యార్థికి విదేశీ విద్యా నిధి పథకాన్ని మంజూరు చేయాలి

### నేషనల్ ఇంటెలెక్చువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ తెలంగాణా రాష్ట్ర శాఖ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతీ దళిత విద్యార్థికి మంజూరు చేయాలని నేషనల్ ఇంటెలెక్చ్యువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ తెలంగాణా రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. ప్రస్తుతం ఎస్సీ విద్యార్థులకు 200 మందికి మాత్రమే ఈ ఓవర్సీస్ విద్యా పథకం అమలు చేస్తున్నారని ఆ నిబంధన తొలగించి దరఖాస్తు చేసిన ప్రతీ దళిత విద్యార్థికి రూ.30 లక్షలను విదేశీ విద్య పథకం కింద వర్తింపజేయాలని వారు కోరారు. ప్రతి ఏటా సుమారు 2వేల మంది దరఖాస్తు చేసుకుంటే 1800 మంది అనర్హులుగా మిగిలిపోతుండడం బాధాకరమని వాపోయారు. బిసి, మైనారిటీలకు 500 మందికి వర్తింపజేస్తున్న ప్రభుత్వం, దళితులకు కేవలం 200 మందికి ఇవ్వడం బాధాకరమని అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భగవాన్ ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ జయరాం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎడవెల్లి నర్సింహా, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ ... గత కెసిఆర్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని రూ.43 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు మురిగి పోయాయాని వారు ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.18600 కోట్లు విడుదల చేసి పటిష్టంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసీ, నిందితులకు శిక్షలు అడ్డప్పుడే దళితులకు పూర్తి రక్షణ కల్పించిన వారు అవుతారని వెల్లడించారు. రామంతపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం జనరల్ కోట కింద సీట్లు పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోకుండా, వారి తల్లిదండ్రుల నుంచి అఫిడవిట్ తీస్కుంతున్నారని ఇది సరైంది కాదని వారు అన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసులు నమోదు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పోలీసు చొరవ.. రెండు గంటల వ్యవధిలో పోయిన నగలు లభ్యం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పోలీసుల చొరవతో ఓ మహిళ పోగొట్టుకున్న బంగారు నగల సంచిని తిరిగి పొందగలిగింది. బస్సులో బ్యాగ్ మర్చిపోయిన విషయాన్ని బాచుపల్లి పిఎస్ నందు ఫిర్యాదు చేయగా, విచారణ జరిపి 2 గంటల వ్యవదిలో ఆమెకు సంబందించిన 4 తులాల బంగారు ఆభరణాలు తిరిగి ఆమెకు అందజేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం 05:00 గంటల ప్రాంతములో ప్రయాణికురాలు తిరుమల కవిత ఖమ్మంలో ఆర్టీసీ బస్సు ఎక్కి ప్రగతినగర్, బాచుపల్లి లోని విజేత సూపర్ మార్కెట్ బస్ స్టాప్ వద్ద బస్సు దిగి తన కూతురు ఇంటికి వెళ్ళే సమయములో మార్గ మద్యలో తన వద్ద ఉన్న 4 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును పోగొట్టుకుంది. ఈ విషయములో కవిత బాచుపల్లి పిఎస్ నందు ఫిర్యాదు చేసారు. పోలీసు వారు ఈ విషయములో విచారణ జరిపి 2 గంటల వ్యవదిలో ఆమెకు సంబందించిన 4 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగును స్వాదినం చేసుకొని తిరిగి బాదితురాలుకు అందజేయడం జరిగింది. బాచుపల్లి పోలీసు వారు చేసిన మంచి పనికి, ఏసీపీ కూకట్పల్లి, బాలానగర్ డీసీపీలు కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించారు.

## ఎఫ్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలు ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఈవీడిఎం డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి






హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ బృందాలు వారికి కేటాయించిన ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఈవీడియం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి అన్నారు.పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ బృందాలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ బృందాల విధులు, బాధ్యతలు, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీ నిర్వహణ, ఈ ఎస్ ఎమ్ ఎస్ అప్లికేషన్, సి-విజిల్ యాప్ తదితర అంశాలపై జిల్లా వ్యయ పరిశీలకులు శరత్ చంద్ర అవగాహన కల్పించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సంఘం నిబంధనలు విధిగా పాటించాలని, అన్ని పార్టీలు, అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమదృష్టితో వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘునలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళి పై నిఘా బృందాలు అనునిత్యం అప్రమత్తంగా ఉండి నిఘా పెట్టాలని జిల్లాలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో 3 షిఫ్ట్ లలో 24 గంటల పాటు పని చేసే విధంగా ఆయా నిఘా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు సమకూర్చిన వాహనాలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన పి టి జి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా జీ పి ఎస్ ట్రాకింగ్ ఉంటుందని తెలిపారు. వీటి ద్వారా నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, నిబంధనలకు అనుగుణంగా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు అందిన 15 నిమిషాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అక్కడికి చేరుకోవాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో వీడియో కవరేజీ చేయాలని, తప్పనిసరిగా రశీదులు అందించాలన్నారు. అదే విధంగా తగిన ఆధారాలు చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉందన్న విషయాన్ని వివరించాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.శిక్షణ కార్యక్రమంలో ఈవీడిఎం డి.ఎస్.పి శ్రీనివాస్, సుదర్శన్, జిల్లా వ్యయ పరిశీలకులు నోడల్ అధికారి శరత్ చంద్ర, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టీ బృందాలు చేయాల్సిన విధులు, బాధ్యతలు, ఈ ఎస్ఎంఎస్ అప్లికేషన్, సి-విజిల్ యాప్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది టిడబ్ల్యూజేఎఫ్



కాప్రా,మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది టిడబ్ల్యూజేఎఫ్ ఒక్క సంఘమేనని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నయ్య అన్నారు. మంగళవారం కుషాయిగూడలో జరిగిన మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్లతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు,సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ఆయన కోరారు.మే 19వ తేదీన మేడ్చల్ జిల్లా మూడవ మహాసభలను ఘనంగా నిర్వహించాలని కోరారు.జిల్లా కోశాధికారి బెల్దె అశోక్ మాట్లాడుతూ భవిష్యత్తులో మనం నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని కోరారు.మే 19వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్( టిడబ్ల్యూజేఎఫ్ )మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు నిర్వహించాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ తీర్మానించింది.నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మా రెడ్డి అధ్యక్షతన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యావాపురం రవి,పటేల్ నరసింహ,మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాట రాజు,జి.రోజా రాణి,కార్యవర్గ సభ్యులు,జి.అశోక్, శేఖర్,దొమ్మాటి కిరణ్ కుమార్,రామచంద్రమూర్తి, నరేష్,వి.రవి,మమత తదితరులు పాల్గొన్నారు.

## జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు - ఇద్దరు నిందితుల అరెస్టు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఅక్రమంగా జింక కొమ్ముల వ్యాపారాన్ని చేపడుతున్న ఇద్దరు నిందితులను మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని వారివద్దనుంచి రెండు జింక కొమ్ములను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపారు. డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ తెలిపిన వివరాల ప్రకారం.....మెదక్ జిల్లాకు చెందిన పిట్టల శోభన్‌బాబు(25),వరంగల్ దొమ్మాట ప్రాంతానికి చెందిన బోనాల నాగా చారి (40)లు స్నేహితులు వీరిద్దరు అధికంగా డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో జింకల కోమ్ములను అమ్మే వ్యాపారాన్ని ఏంచుకున్నారు. వీరిద్దరు తమకు తెలిసిన వారికి అధిక ధరకు జింకల కొమ్ములను అమ్ముతున్నట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం లభించడంతో, తమ పోలీసులు వలపన్ని వీరిద్దరిని పట్టుకుని,వారివద్దనుంచి రెండు జింకల కొమ్ములు,కొంత సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ దాడి కేసుల ఫారెస్ట్ ఆఫీసర్ వి. అనురాధ,డి.ఆర్.ఓ. కె. జ్యోతి, డి.ఆర్.ఓ. కె. శంకర్,ఇన్‌స్పెక్టర్ ఎన్. రామకృష్ణ,ఎస్.ఐ.ఎన్.నరేష్,తోపాటు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తూము వినయ్ కుమార్



హైదరాబాద్, మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డిని ఢిల్లీలో కలిశారు తెలంగాణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ చైర్మన్ తూము వినయ్ కుమార్ మంగళవారం ఉదయం 11 గంటలకు ఢిల్లీలో జరుగుతున్న సి డబ్ల్యూ సి ప్రెస్ కాన్ఫరెన్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఓ బి సి వర్కింగ్ చైర్మన్ తూము వినయ్ కుమార్ వీరితోపాటు ఏఐసీసీ సెక్రెటరీ, మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ వంశీచంద్ రెడ్డి, దీపా దాస్ మున్షి, మధు యాష్ కి, కర్ణాటక ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ యాదవ్ తదితరులతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.

## ఆదర్శంగా నిలిచిన అనూప్...



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాచిగూడ క్రాస్ రోడ్ లో దొరికిన రూ. 25 లక్షల ను సుల్తాన్ బజార్ స్టేషన్లో అప్పగించిన ఘటన మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే... కాచిగూడ సరిహద్దులోని బర్కత్పురాలో నివసిస్తున్న అనూప్ (35) ఎలక్ట్రిక్ స్కూటర్ (టీఎస్ 09 జి ఎఫ్ 1401) మీద సికింద్రాబాద్ నుండి కాచిగూడ క్రాస్ రోడ్ మీదుగా ఇంటికి వెళ్తున్నాం. ఈ సమయంలో చౌరస్తా సమీపంలో ఉన్న తారకరామ థియేటర్ వద్ద రూ. 25 లక్షల డబ్బులు ఉన్న బ్యాగు దొరికింది. వెంటనే బ్యాగును స్థానిక సుల్తాన్ బజార్ స్టేషన్ కు తీసుకువెళ్లి అధికారులకు అప్పగించాడు. అధికారులు డబ్బుల వివరాలు నమోదు చేసుకొని ఐటీ అధికారులకు తదుపరి ఇన్వెస్టిగేషన్ కొరకు అప్పగించారు. నిజాయితీగా దొరికిన డబ్బులను తెచ్చి అప్పగించిన అనూప్ ను స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస చారి సహా మిగిలిన సిబ్బంది ఈ సందర్భంగా అభినందించారు.

## సుల్తాన్ బజార్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్ పెట్రోలింగ్...



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈస్ట్ జోన్ ఎ సి పి శంకర్, సుల్తాన్ బజార్ స్టేషన్ ఎస్హెచ్ఓ శ్రీనివాసాచార్యులు ఇతర పోలీసు సిబ్బందితో కలిసి స్టేషన్ పరిధిలో మంగళవారం ఫ్లాగ్ మార్చి పెట్రోలింగ్ నిర్వహించారు. సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్, ఆంధ్ర బ్యాంక్, గుజరాత్ గల్లి ,కేఎస్ లైన్, రాయల్ ప్లాజా, రామకోటి క్రాస్ రోడ్, గణేష్ టెంపుల్, షంషీర్బాగ్ ,రాజ్మోహన్ల, కాచిగూడ క్రాస్ రోడ్, లడ్డు పాన్ షాప్ ,కుద్వి కూడా, ఇస్లామియా బజార్ ,మేరు బాబా నగర్, కోటి ఉమెన్స్ కాలేజ్ ,గోకుల్ చాట్, కబూతర్ ఖానా, జైన్ మందిర్ తదితర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు పోయేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ పెట్రోలింగ్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## మోడీకి స్వాగతం పలికిన బీజేపీ నాయకుడు అంబాల రాజేశ్వర్ రావు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: విజయ సంకల్ప యాత్రలో భాగంగా బేగంపేట విమానాశ్రయంలో దేశ ప్రధాని మోడీకి స్వాగతం పలికిన సీతాఫలమండి బీజేపీ డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్ రావు.

# స్వీయ అవగాహనే ఎయిడ్స్ వ్యాప్తిని అరికడుతుంది








హైదరాబాద్ , మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రతి ఒక్కరి స్వీయ అవగాహనే హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాప్తిని అరికడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంఘం(టీ ఎస్ఏసీఎస్) మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో జీవ నైపుణ్యాల ద్వారా హెచ్ఐవి నివారణపై ఒకరోజు సదస్సును నిర్వహించింది. గీతమ్ లోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రెడ్ రిబ్బన్ క్లబ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. టీఎస్ఏసీఎస్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పినపాటి ప్రసాద్, కాకతీయ విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ పింగలి నరసింహారావు, టీఎస్ ఏసీఎస్ సంయుక్త డైరెక్టర్ డాక్టర్ చంద్రారెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ టీ.ఎన్.స్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.రమేష్, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తదితరులు పాల్గొని, లెఫ్ట్ స్కిల్స్ ద్వారా హెచ్ఐవీ నివారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విశ్వవ్యాప్తంగా ,మనదేశంలో, ముఖ్యంగా తెలంగాణలోని హెచ్ఐవీ కేసుల భయకంరమైన గణాంకాలను ఈ సందర్భంగా వారు ప్రముఖంగా ప్రస్తావించారు. స్వీయ అవగాహన, సమస్య పరిష్కారం, నిర్ణయం తీసుకోవడం, విమర్శనాత్మక ఆలోచన,భావప్రకటన, భావోద్వేగం, ఒత్తిడిని అధిగమించడంతో సహా హెచ్ఐవీ నివారణలో సహాయ పడే పది ముఖ్యమైన జీవన నైపుణ్యాల ను నిపుణులు వివరించారు.హెచ్ఐవీ వ్యాప్తిచెందే వివిధ మార్గాలు, వ్యక్తులపై దాని ప్రభావాన్ని కూడా చర్చించారు. సవాళ్లను అధిగమించే డానికి, జీవన నైపుణ్యాలను ఉపయోగించుకునేలా హెచ్ఐవీ సోకిన వ్యక్తులను వక్తలు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వక్తృత్వ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. తొలుత, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త నాగేంద్రకుమార్ అతిథులను స్వాగతించారు. ఇతర సమన్వయకర్తలు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ప్రముఖ కళాకారిణి డాక్టర్ నీనా ప్రసాద్ నృత్య ప్రదర్శన : ప్రముఖ కళాకారిణి డాక్టర్ నీనా ప్రసాద్ మోహినియాట్టం నృత్య ప్రదర్శన మంగళవారం గీతం యూనివర్సిటీలో జరిగింది. ఈ ప్రదర్శనను స్పిక్ మెకే హెరిటేజ్ క్లబ్ సహకారంతో స్టూడెంట్ లెఫ్ట్ డైరెక్టరేట్ నిర్వహించింది. గురువుకు నివాళిగా 'చొల్కెట్టుతో శాస్త్రీయ నృత్య పారాయణం ప్రారంభమైంది. తర్వాత వసుంధర సుందర ధార భూమి' ప్రదర్శన గాత్రానికి తగ్గ అభినయంతో అలరించింది. ఆ తరువాత ప్రతిభా తే రచించిన 'పద వర్ణనతో కొనసాగి,'తిల్లానా'తో ముగిసి,ప్రేక్షకులను ఆనంద డోలికల్లో ముంచేసింది .మాధవన్ సంపూత్రి సీపీ (గానం), రమేష్ బాబు కేపీ (మృదంగం), అరుణ్ దాస్ సీపీ (ఇడక్క), కోలంక సాయికుమార్ (వయోలిన్) తదితరులు డాక్టర్ నీనా ప్రసాద్ కు సహకారం అందించారు.మోహినియాట్టం పారాయణం వంటి కార్యక్రమాల ద్వారా మనదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రచారం చేయడం గీతం, హైదరాబాద్ కొనసాగిస్తోంది.

### గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో

## 24న పిచ్చుక గూళ్లు, నీళ్ల తొట్టిలు పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఎండాకాలం మూగజీవుల దాహార్తిని తీర్చేందుకు కాలనీ వీధుల్లో నీటి తొట్టెలు, డాబాలపైన పక్షుల నీళ్ల కొరకు మట్టి మూకుళ్లు, పిచ్చుకల ఆశ్రయం కొరకు మట్టితో చేసిన పిచ్చుకల గూళ్లను వాటి ఆహారం కొరకు కొర్రలు, సజ్జలు, రాగులు తదిగర గింజల ప్యాకెట్లను ఈనెల 24వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. 24 ఆదివారం ఉదయం 8 గంటలకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ విప్ర సేవాసమితి ప్రక్కన ఇంజాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న ఊ స్కూల్ ప్రాంగణం నందు ఉచిత పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. మార్చి 20 ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా 24న సెలవు రోజు కాబట్టి పంపిణీకి సిద్ధం చేస్తున్నామని భావన శ్రీనివాస్‌తో పాటు మనోహర్, గద్దె విజయ్‌నేత, పర్యావరణ వేత్త సూర్యకుమారిలు తెలిపారు. జాగృతి అభ్యుదయ సంఘం, ఊ స్కూల్, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పంపిణీ కార్యక్రమానికి ప్రకృతి ప్రేమికులు, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ వాసులతో పాటు పరిసర కాలనీల వాసులు హాజరై పిచ్చుక గూళ్లు, మూకుళ్లు తీసుకువెళ్లాలని పక్షుల దాహార్తిని తీర్చాలని వారు కోరారు. వివరాలకు 9985985958 నెంబర్‌లో మనోహర్‌ను సంప్రదించాలని వారు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల హెచ్ఆర్ఏ తగ్గింపుపై ప్రభుత్వం పునరాలోచించాలి

## ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పెరిగిన పని భారంతో విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు పిఆర్సి, హెచ్ఆర్ఏ తగ్గింపులు వుండు మీద కారం చల్లినట్లుగా మారాయని ఆర్టీసీ ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు పేర్కొన్నారు. బుధవారం ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక యాదయ్య, ప్రధాన కార్యదర్శి పద్మారావు, చైర్మన్ పి. సుభాష్ లు కార్మికులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల హెచ్ఆర్ఏ తగ్గింవు పై వునరాలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం పిఆర్సి ఫిట్మెంట్ 21 శాతం కు పెంచడంతో నిరాశలో ఉన్న కార్మికులకు హెచ్ఆర్ఏను 30% తగ్గించి 24% చేయడం ఎంతో బాధ కలిగించిందని ఆవేదన చెందారు. ఆర్టీసీలో 85% మంది ఎస్సీ, ఎస్టీ వర్గాల వారే కార్మికులు గా ఉన్నారని తెలిపారు. ఈ విధానం ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో తీసుకున్నట్లుగా ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి నడిచిన ఆర్టీసీ కార్మికులకు, సాధించిన తెలంగాణలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలు తీవ్ర వేదనను కలిగిస్తున్నాయని వెల్లడించారు. పిఆర్సి 30%, హెచ్ఆర్ఏ యధావిధిగా ఉండేట్టు చేసి కార్మికులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్లు ఆదుకోవాలని నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు సుద్దాల సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు, కోశాధికారి బీడీ రావు, ఎం రవీందర్ ,పి ప్రభాకర్, నరసింహా, జయ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ ప్లాంట్‌ను ఆవిష్కరించిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశవు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ పంజాబ్ రాష్ట్రంలోని ప్రముఖ ఓఈఎంలలో ఒకటిగా ఉంది మరియు ఇప్పటికే హోషియార్పూర్ పట్టణాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కేంద్రంతో ప్రపంచ పటంలో ఉంచింది. రాష్ట్రంలో రెండు కొత్త ప్లాంట్లకు శంకుస్థాపన చేయడానికి కంపెనీ ఉత్సాహంగా ఉంది, దీనికి భూమిపూజ కార్యక్రమంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ పాల్గొన్నారు. గత ఏడాది చివర్లో ప్రకటించిన కొత్త రౌండ్ పెట్టుబడులకు అనుగుణంగా, సోనాలికా కొత్త ట్రాక్టర్ అసెంబ్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు రూ .1000 కోట్లు, అదనంగా కొత్త హై ప్రెజర్ ఫౌండ్రీ ఏర్పాటుకు రూ .300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ముఖ్యమంత్రి మాన్ హోషియార్ పూర్ లో సోనాలికా గ్రూప్ యొక్క దార్శనిక విస్తరణ ప్రణాళికను ఆవిష్కరించారు, జపాన్ కు చెందిన అనుభవజ్ఞులైన ఇంజనీర్లు ఈ కొత్త సదుపాయాన్ని రూపొందించారు, కఠినమైన జపనీస్ తయారీ ప్రమాణాలకు కట్టుబడి ఉన్నారు, సోనాలికా యొక్క పాదముద్రను 150 దేశాలలో విస్తరించడానికి అసమాన నాణ్యత మరియు సామర్థ్యాన్ని నిర్ధారించారు. ఈ కొత్త ప్లాంట్ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ ప్లాంట్ యొక్క గర్వించదగిన యజమానిగా కంపెనీ స్థానాన్ని సుస్థిరం చేస్తుంది. సోనాలికా ట్రాక్టర్స్ వైస్ చైర్మన్ డాక్టర్ అమృ్వాఎత్ సాగర్ మిట్టల్ ఈ కార్యక్రమానికి హాజరైనందుకు సిఎం మాన్ కు కృ్వాఎతజ్ఞతలు తెలిపారు, హోషియార్ పూర్ లో సోనాలికా యొక్క తాజా రౌండ్ పెట్టుబడులు ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీ కర్మాగారం యొక్క గర్వించదగిన యజమానిగా మా స్థానాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్గం సుగమం చేస్తాయి. ముఖ్యంగా పంజాబ్ లో కొత్త ప్రాజెక్టుల స్థాపనకు వీలుగా సింగిల్ విండో ఛానల్ ద్వారా ప్రభుత్వ సహకారం అసాధారణంగా ఉంది. ప్రయివేటు రంగం, ప్రభుత్వం మధ్య సహకార



ప్రయత్నాలు వ్యాపార వృద్ధికి, ఆవిష్కరణలకు అనువైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు.సోనాలికా ట్రాక్టర్స్ డెవలప్మెంట్ అండ్ కమర్షియల్ డైరెక్టర్ అక్షయ్ సంగ్వాన్ మాట్లాడుతూ, కొత్త కాస్టింగ్ ప్లాంట్ సంవత్సరానికి లక్ష మెట్రిక్ టన్నులకు పైగా ద్రవీభవన సామర్థ్యాన్ని కలిగి ఉన్నందున మా హెవీ డ్యూటీ ట్రాక్టర్ శ్రేణి నాణ్యత మరియు విస్తరణ పరంగా పెద్ద ప్రోత్సాహాన్ని పొందుతుంది. అత్యాధునిక జర్మన్ తయారీ కుంకెల్ వాగ్నర్ హై ప్రెజర్ మౌల్డింగ్ లైన్ ను కలిగి ఉన్న డీఆర్ ఏఎస్ ఫైన్ క్వాలిటీ కాస్టింగ్ ఉత్పత్తి ద్వారా ట్రాక్టర్ల నాణ్యతను పెంచడానికి సిద్ధంగా ఉంది అన్నారు.

# ముదిరాజ్ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ,విద్యాపరంగా ఎదిగిన నాడే వారి హక్కులు కాపాడుకోగలరని , వారితోపాటు సమాజం అభివృ్వాఎద్ధి చెందుతుందని మాజీ మంత్రి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొండు వుష్పలీల అన్నారు. మంగళవారం తెలంగాణ ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వురస్కరించుకొని బొగ్గులు కుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. మహిళా శక్తిని గుర్తించి గౌరవించినప్పుడే సమాజం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని శ్రీమతి ఈటెల జమున అన్నారు. ప్రముఖ సంఘ సేవకురాలు మరియు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ మాధవి లత ప్రసంగిస్తూ... సనాతన ధర్మం పట్ల మహిళలు అనుసరించిన విధానాల పట్ల మహిళలఅభివృ్వాఎద్ధి సంక్షేమం కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల వివరించి అందరి మన్నలను పొందారు . ఈ సందర్భంగా వివిధ రంగాలలో కృ్వాఎషి చేస్తున్న మహిళలకు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పోలకం లక్ష్మీనారాయణ ముదిరాజ్, వైస్ చైర్మన్ పగిడాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీ బీమా లక్ష్మణ్ ముదిరాజ్, జేఏసీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి లింగాల వుష్పలత, ప్రధాన కార్యదర్శి నీరజ ముదిరాజ్, నగర శాఖ అధ్యక్షులు గుండు నరసింహ ముదిరాజ్ కార్యదర్శి వుల్కం ప్రశాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వివిధ కళాశాల, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృ్వాఎతిక నృ్వాఎత్య కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే సింగూరుప్రాజెక్టులో సింగూర్ నుంచి ఖానాపూర్ వరకు ఉన్న 1200 ఎంఎం డయా పీఎస్సీ గ్రావిటీ మెయిన్ పైవు లైన్ లోని 350 ఎంఎం డయా స్లూయిస్ వాల్వ్ కు డ్యామేజీ జరిగింది. ఈ వాల్వ కు మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది.

ఈ పనులు తేది: 20.03.2024, బుధవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు చేపడతారు. కావున ఈ 10 గంటలు కింద పేర్కొన్న ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.అంతరాయం ఏర్పడే ప్రాంతాలు

★1. ఓ అండ్ ఎం డివిజన్ 3 :★ షేక్ పేట్, టోలిచౌకి, గోల్కొండ, భోజగుట్ట రిజర్వాయర్ ప్రాంత పరిధిలో లో ప్రెజర్ సమస్య.

★2. ఓ అండ్ ఎం డివిజన్ 18 :★ గంకడిపేట్, కోకాపేట్, నార్సింగి, వుప్పాల గూడ, మణికొండ, ఖానాపూర్, నెక్నంపూర్, మంచిరేవుల.

కావున అంతరాయం ఏర్పడనున్న ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని పొదువుగా వాడుకోగలరని కోరడమైనది.

## నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది

## సంతోష్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నగిల శ్రీకాంత్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే దేశం మరింత అభివృ్వాఎద్ధి చెందుతుందని సంతోష్ నగర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు నాగిల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం సంతోష్ నగర్ లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ...సాధారణ కార్యకర్త గా ఉన్న తనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని స్వయంగా కలవడం అదృ్వాఎష్టంగా భావిస్తున్నట్లు సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నాగిల్లా శ్రీకాంత్ అన్నారు.దేశంలో మరోసారి మోడీ ప్రధాన మంత్రి కావడం ఖాయమని దేశంలోనే బిజెపి ఎదురులేని శక్తిగా మారుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆ దరిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం బిజెపి విజయడంకా మోగిస్తుందన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ట్యాంక్ బండ్ పైన పాపన్న విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు ప్రారంభమైన సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బబ్బూరి బిక్షపతి గౌడ్ తో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ .. పాపన్న విగ్రహ ప్రతిష్టకు ప్రభుత్వం స్థల సేకరణ చేయడం, నిధులు కేటాయించడం శుభ పరిణామం అని అన్నారు. కుల గణనకు కూడా గైడ్ లైన్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన 100 రోజులలో బీసీ సంక్షేమ శాఖ, ఆర్టీసీలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాడని గుర్తు చేశారు. ఆర్టీసీలో 300 నూతన బస్సులు, ఉద్యోగుల సంక్షేమానికి ప్రణాళికలు రచించి అందరి మనసులను గెలుచుకున్నాడని చెప్పారు. విద్యావంతుడు, పని పట్ల నిబద్ధత కలిగిన మంత్రిగా కీర్తింపబడడం గౌడ నాయకులుగా తమకు ఆదర్శప్రాయమని అన్నారు. బీసీల సంక్షేమం కోసం పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్న నేతకు మనందరం అండగా నిలవాల్సిన అవసరం ఉందని అంబాల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వైభవంగా ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు





హైదరాబాద్, మార్చి 19, 2024: అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి 3వ వుష్కర 36వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు పద్మవిభూషణ్ మరియు అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతుల ప్రత్యేక పర్యవేక్షణలో నిత్య హోమం, తిరువీది, మూర్తుల అభిశేక కార్యక్రమములు జరిగినాయి. ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గోవర్ధనం భట్టాచార్య స్వామి వారి పరివారంచే కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. అపోలో హాస్పిటల్స్ గ్రూప్ వైస్ ఛైర్‌పర్సన్ శ్రీమతి ప్రీతారెడ్డి, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగినది.

# మారుమూల గ్రామాల్లోనూ మోడీ హవా



**- బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః చేవెళ్ల పార్లమెంట్ మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం బడంగ్ పేట్ లోని పంక్షన్ హాల్ లో బూత్ అద్యక్షులు మరియు ఆపై స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా జాయింట్ కిల్లర్, కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హవా నడుస్తుందని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం విస్తృాఎత స్థాయి కార్యకర్తల సమావేశం బాడంగపేటలోని సీకేఆర్ టీకేఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం నిర్వహించారు. ఆయన మాటల్లోనే.. 'గత వారం నేను మైలవరం గ్రామం వెళ్లాను, ఈ గ్రామం తాండూర్ ఆవతల, కర్ణాటక బోర్డర్ దగ్గరలో ఉంది. ఆ దారిలో ఒక వృా ఎద్దురాలు పోతూ ఉంటే కారు ఆపాను, నా దగ్గర ఉన్న ఒక ఫొటో చూపించి ఈ ఫొటో ఎవరిదో తెలిసా అని అడిగా, ఆమె నా భుజం మీద చెయ్యి వేసి వినిపించడం లేదు అంది, దీంతో చెవి దగ్గర గట్టిగా చెప్పాను, ఆం ఎందుకు తెలియదు, బియ్యం ఇచ్చే ఆయనే కదా! అంది'.. ఇది నరేంద్ర మోడీ హవా అన్నారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఆయన పేరు మార్మోగుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్యే ఉంటాయన్నారు. ప్రజలంతా నరేంద్ర మోడీ వైపే ఉన్నారన్నారు. బీజేపీకి నాలుగు వందలకు పైగా సీట్లు వస్తాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కరెంటు వస్తుందన్నా, జీతాలు వస్తున్నాయన్నా, పింఛన్లు వస్తున్నాయన్న అది నరేంద్ర మోడీ చలువేనన్నారు. పదేళ్ల కాలంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అవి పేదలకు అందుతున్నాయని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్రాఎచారం చేస్తున్నారన్నారు. అది నిజం కాదన్నారు. వాస్తవానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కు ఓటేసిన వారు 50 శాతం బీజేపీకి వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ కు వేసిన 60 నుంచి 70 శాతం మంది బీజేపీకి వేయనున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2019 లో బాలాకోట్లో సర్జికల్ స్ట్రైక్స్ చేశారన్నారు. ఆ సమయంలో అభినందన వర్ధమాన్ పాకిస్తాన్ భూభాగంలో పడితే.. ప్రధానమంత్రి హెచ్చరికతో 24 గంటలు గడవక ముందే విడిచిపెట్టారన్నారు. అది నరేంద్ర మోడీ శక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, వీరేంద్రరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీరాములు, వీరేంద్ర గౌడ్, జంగా యాదవ్, శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొండా వెంకటేష్, పెంట్యాల నరసింహ యాదవ్, అశోక్ గఫడ్, సురేష్, మాధవాచారి, రాములు యాదవ్, జనపల్లి కపిల్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తను గుర్తించాల్సింది నాయకుడు కాదు జనం అని అన్నారు. ఆ జనమే ఆ జనమే గుర్తిస్తే నాయకుడే కార్యకర్త ఇంటికి వస్తాడు. సభలు సమావేశాలతో ఓట్లు వస్తాయనుకుంటే తప్పు ప్రతి కార్యకర్త ప్రతి ఇంటి తలుపు తట్టాలి. భారతీయ జనతా పార్టీకి మంచి అనుకూల వాతావరణ ఉంది కచ్చితంగా 2028 లో జరిగే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తుంది. రేపు రాష్ట్రం నుండి గెలిచే మొదటి పార్లమెంటు సీటు చేవెళ్ల అయ్యి ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మహేశ్వరం ఎమ్మెల్యే అభ్యర్థి అందేల శ్రీ రాములు యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్, పాపయ్య గౌడ్, కొలన్ శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం కుందే వెంకటేష్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ మధుమోహన్, వురం కార్పొరేటర్ రాజాధీరజ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు అన్ని మున్సిపల్, డివిజన్, మండలాల అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజకీయ సునామి సృష్టిస్తా

**హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవి లత**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైద రాబాద్ లోక్‌సభ బి.జె.పి. అభ్యర్థి కొంపెల్ల మాధవి లత మంగళవారం ఉదయం నాంపల్లి కామత్ హోటల్ ప్రక్కనగల గల్లీలోగల బి.జె.పి. హైదరాబాద్ పార్లమెంట్ ఏన్నికల ప్రధాన కార్యా లయం నియోజకవర్గంకు సంబంధించిన మీడియా ప్రతినిధులతో పార్టీ అభ్యర్థి మాధవి లతా ప్రత్యేకంగా చిట్ చాట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు ఈసారి జరిగే పార్లమెంట్ ఏన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బి.జె.పి. విజయం సాధించే విషయంలో ముఖాముఖిగా ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానం మజ్లీస్ పార్టీకి కంచుకోటలాంటిదని, ఈ కంచుకోటలను బద్ధలు కొట్టే శక్తి మీకు ఉందా!అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, అందుకు మాధవి లతా వెంటనే స్పందించి, తానుకూడ పుట్టింది పాత బస్తీ ప్రాంతమేఅని,తనకు పాత బస్తీవాసులు ఏదుర్కొంటున్న అన్ని సమస్యలు తెలుసుఅని, ఇప్పటికే చాలా మంది ముస్లీం మహిళలు తనవద్దకువచ్చి,ఈసారి మజ్లీస్ పార్టీ అభ్యర్థిని ఓడించాలని,తాముసైతం మీకు అండగా నిలబడతామని ముందుకు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడి తీసుకువచ్చిన త్రిబుల్ తలాఖ్ బిల్లును అమలు చేసినందుకు ముస్లీం మహిళలు ప్రత్యేకంగా నరేంద్ర మోడికి అభినందనలు తెలియజేశారని ఆమె గుర్తు చేశారు. మజ్లీస్ పార్టీ కేవలం మతాన్ని అడ్డుపెట్టుకుని,పాతబస్తీ ముస్లీంలలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టి, ఏన్నికల్లో భారీగా రిగ్గింగ్‌కు పాల్పడి లోక్‌సభ ఏన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ గెలుస్తున్నారని,ఈసారి మాత్రం మజ్లీస్ పార్టీ ఓటమి పాలుకావడం తథ్యమని ఆమె జోస్యం పలికారు. తనకు పాత బస్తీలో పర్యటించాలంటే ఏలాంటి భయంలేదని, తాను దేనికి భయపడనని,తాను స్వయం కృషితో పేద ,మద్యతరగతి వర్గాల బ్రతుకు జీవితాలను అధ్యాయనం చేసి,వారి కష్టాల్లో తగిన భాగస్వామ్యం అయి,వారికి కొంతమేరకు అండగా నిలుస్తున్నానని ఆమె చెప్పారు. తాను,తన భర్త కల్సి సంపాదించిన డబ్బుల్లో కొంతమేరకు పలు సామాజీక సేవా,ధార్మిక సేవా కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నట్లు, తాను మతాన్ని చూడడంలేదని, కేవలం మావనత్వానికి పెద్దపీటం వేస్తున్నట్లు ఆమె తెలిపారు. పాత బస్తీవాసుల్లో తగిన మార్పుకోసమే తాను ఏన్నికల్లో పోటీ చేస్తున్నట్లు, మజ్లీస్ పార్టీ పాత బస్తీ ప్రజలను అన్నింటా నిండా మోసం చేస్తుందని, అందుకే వారిలో తగిన చైతన్యం తీసుకువచ్చేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈసారి పాతబస్తీలో మహిళాదే విజయమని,తమ పార్టీ విజయాన్ని ఏ శక్తులు అడ్డుకోలేరని,ధర్మో రక్షతి రక్షితః అనే విధంగా తాను ముందుగా సనాతన ధర్మాన్ని నమ్ముతానని,పాత బస్తీ ప్రజలు అన్నింటా అభివృద్ధి చెందాలంటే, పాత బస్తీనుంచి ఏన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు తమలోనున్న స్వార్ధగుణాన్ని పారద్రోలినప్పుడు, ప్రజలుసైతం సుఖ,సంతోషాలతో ఉంటారని,ప్రజలుసైతం మనసారా ప్రజాప్రతినిధులను ఆశీర్వదిస్తారని ఆమె అన్నారు. తాను చాలా ఏళ్లుగా సామాజీక,ధార్మిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతూ సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు, తాను డబ్బులు సంపాదించుకోడానికి రాజకీయాల్లో రావడంలేదని, కేవలం రాజకీయాల్లో చేరితే,ప్రజాప్రతినిధిగా ఏన్నికైతే,ప్రజలు ఏదుర్కొంటున్న సాధకబాధలు, ధీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించినట్లు అవుతుందనే ఉద్దేశ్యంతోనే, తాను ఈసారి హైదరాబాద్ లోక్‌సభ ఏన్నికల్లో బి.జె.పి. అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీచేస్తున్నట్లు ఆమె తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఏన్నికల్లో హైదరాబాద్ లోక్‌సభ బి.జె.పి. అభ్యర్థిగా పోటీచేస్తుండడంతో, మీడియా ప్రతినిధులందరు తన అభ్యర్థిత్వాన్ని బలపర్చి, ఏన్నికల్లో తమవంతు బాధ్యతగా తనకు పూర్తి సహకారం అందించి, గోల్కొండ కోటపై కాషాయపు జెండాను ఏగురవేసేందుకు తమవంతు పూర్తి సహకారం

## పీఎం మోడీ ఆశీస్సులు పొందిన నందికాశి

**-ఇది తన జీవితంలో మరువలేని ఘట్టంగా పేర్కొన్న బీజేపీ నేత**



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నగరానికి వచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో ఆయనను జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు నందికాశి విజయ్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా నందికాశి ఎంతోకాలంగా పార్టీ అభివృద్ధికోసం అహర్నిశలు, అంకితభావంతో కృషిచేస్తున్న విషయాన్ని పక్కనే ఉన్న నేతలు ప్రధానికి వివరించడంతో ఆయన నందికాశిని అభినందించి ఆశీస్సులు అందజేశారు. ఈ మేరకు నందికాశి విజయ్‌కుమార్ మాట్లాడుతూ భారత ప్రధాని, ప్రపంచమే అభిమానిస్తున్న యుగపురుషుడు, దైవాంశ సంభూతుడు అయిన నరేంద్ర మోడీని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వయంగా ఆ మహనీయుని ఆశీస్సులు పొందడం తన జీవితంలో మరులేని ఘట్టంగా ఆయన పేర్కొన్నారు. ఎంతోకాలంగా కన్న కల సాకారమైందని సంతోషం వ్యక్తం చేశారు.

## సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ చేతులమీదుగా అవార్డును అందుకున్న కుమారి గోగికార్ సౌమ్య



సిటీబ్యూరో, మేజర్ న్యూస్ః శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి, తెలంగాణ రాష్ట్ర భాషా- సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో మంగళవారం ఉదయం రవీంధ్ర భారతి మెయిన్ హాల్‌లో కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ (యు.ఎస్.ఏ.),విశ్వ కర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్‌ల సహకారంతో "భారతీయ సంస్కృతి-అంత ర్జాతీయం సాంస్కృతిక సంబర మహోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరస్వతి మాతా ఉపాసకులు దైవాజ్ఞ శర్మ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కుమారి గోగికార్ సౌమ్య ఎంతో చక్కగా భక్తి గీతాలను ఆలపించినందుకుగాను సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ శర్మ, కళా విరాట్ ,ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత,సహస్ర మహోత్సవ సామ్రాట్ డా. శాంతి కృష్ణ ఆచార్యల చేతులమీదుగా గోగికార్ సౌమ్య ప్రత్యేక బహుమతి మెమోంటోను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ చారీ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలను తప్పక పరిష్కరిస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని డివిజన్ లో ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను తప్పకుండ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పేర్కొన్నారు .మంగళవారం కాప్రా డివిజన్ లో కృాఎప విల్లాస్ మరియు చంద్రపురి కాలనీ ఎక్స్ టేన్షన్ లలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటన చేశారు .కాలనీ సమస్యల పై పర్యటించిన ఎమ్మేల్యే కి స్థానికులు శాలువాతో ఘనంగా సత్కరించి వారి సమస్యలను వివరించారు . ముఖ్యంగా కాలనీలలో సమస్యలు మంచినీరు ,సీసీ రోడ్స్ ,డ్రైనేజ్ సమస్య ,మ్యాన్ హోల్స్ ఎర్పాటు తదితర సమస్యలను ప్రజలు ఎమ్మేల్యే కి తెలియజేసారు.ఎమ్మేల్యే మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబందిత అధికారులతో మాట్లాడి పనుల వుర్తి అయ్యేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బైరి నవీన్ గౌడ్, కృాఎపావిల్లాస్ కాలనీ అధ్యక్షుడు మధుకర్ నాయుడు,చంద్రవురి కాలనీ ఎక్స్ టేన్షన్ అధ్యక్షుడు సంతోష్, దామోదర్ ,మాధవరెడ్డి ,భద్రయ్య ,నాగేశ్వరావు ,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పత్తి విత్తన ధరలపై ప్రభుత్వ నిర్ణయం ఎన్ఎస్ఏఐ ఆందోళన



**డాక్టర్ మండవ ప్రభాకర్ రావు, నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు**

హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి: రాబోయే ఖరీఫ్ సీజన్ (2024-25)లో బీటీ పత్తి హైబ్రిడ్ విత్తనాల ధరను కేవలం నామమాత్రంగానే పెంచుతూ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఏఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పరిశ్రమ అంచనాలకు భిన్నంగా తీసుకున్న ఈ నిర్ణయం విత్తన కంపెనీలకు పెను సవాళ్లను విసురుతుందని, భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసే ప్రమాదం ఉందని తెలిపింది. ప్రస్తుత సంక్షోభం నుంచి పత్తి విత్తన పరిశ్రమను రక్షించడానికి, పత్తి విత్తన పరిశ్రమ తగినంతగా విత్తనాలను ఉత్పత్తి చేయడానికి,కొత్త పత్తి హైబ్రిడ్, వంగడాల అభివృఎద్ధి కోసం పరిశోధన, అభివృఎద్ధిలో పెట్టుబడి పెట్టడానికి 450 గ్రాముల ప్యాకెట్కు కనీసం రూ .147 చొప్పున పెంచాలని పరిశ్రమ సూచించింది. రూ.147 పెంపును పరిగణనలోకి తీసుకున్నా కూడా పత్తి రైతుల స్థూల వ్యవసాయ ఆదాయం లో విత్తన వ్యయం సుమారు 4 - 4.5% మాత్రమే ఉంటుంది, రైతులు ఎకరానికి 1.5 నుంచి 2 ప్యాకెట్ల విత్తనాలు వేసి ప్రస్తుత పత్తి ధర ప్రకారం ఎకరాకు సుమారు రూ.45,000 నుంచి రూ.50,000 వరకు సంపాదిస్తారు. హైబ్రిడ్ మొక్కజొన్న, హైబ్రిడ్ సజ్జ, హైబ్రిడ్ వరి, ఆవాలు గోధుమ వంటి ఇతర వాణిజ్య పంటలపై ఒక రైతు చేసే ఖర్చుకు అనుగుణంగానే ఇది కూడా ఉంటుంది. ప్రతిపాదిత రూ.147 దిద్దుబాటు ఫలితంగా నియంత్రణ ప్రారంభమైన 2016 సంవత్సరం నుంచి పత్తి విత్తన ధరలపై 3.64% సీఏజీఆర్ ఉంటుంది, ఇది మొక్కజొన్న, వరి, ఆవాల వంటి ఇతర పంటల విత్తన ధరల పెరుగుదల కంటే తక్కువగా ఉంది. ఈ దిద్దుబాటు సంవత్సరానికి 5-6% ద్రవ్యోల్బణ వ్యయాలను పాక్షికంగా కవర్ చేస్తుందని భావిస్తున్నారు, ఇది ఇతర పంట విత్తనాలతో సహా అన్ని వ్యవసాయ-ఇన్ పుట్ వర్గాలకు ఒక సాధారణ విషయం.

2016-17 నుంచి విత్తన ధరల్లో స్తబ్ధత కారణంగా విత్తన కంపెనీలకు లాభాల మార్జిన్లు తగ్గిపోవడం తో పత్తి విత్తన వ్యాపారంలో తమ భాగస్వామ్యాన్ని పునఃపరిశీలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత రెండు దశాబ్దాలుగా భారతదేశ పత్తి దిగుబడి, ఉత్పత్తిలో బీటీ పత్తి పాత్ర కీలకంగా ఉన్నా..ఇటీవలి సంవత్సరాలలో సాంకేతిక అలసట, వంగడాల అభివృఎద్ధిలో విత్తన కంపెనీల పెట్టుబడులు తగ్గడం వల్ల దిగుబడి తగ్గింది. విత్తన కంపెనీల ఆర్థిక స్థోమతను నిర్ధారించడానికి, రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరాను కొనసాగించడానికి పత్తి విత్తన ధరలపై సమగ్ర సమీక్ష తక్షణ అవసరాన్ని ఎన్ఎస్ఏఐనొక్కి చెప్పింది. 2024 నాటిన సంవత్సరంలో పత్తి విత్తన లభ్యత రైతుల అవసరాలకు చాలా తక్కువగా ఉంటుందని, దీనివల్ల పత్తి విత్తనాల వాడకం తక్కువగా ఉంటుందని, దిగుబడి తగ్గడం, ఫైబర్ నాణ్యత, రైతుల లాభదాయకత తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. నాసిరకం పత్తి ఉత్పత్తి వల్ల టెక్స్ టైల్ పరిశ్రమ దెబ్బతింటుంది. 2024లో ఈ ధరల దిద్దుబాటు చేపట్టి, 2025 నుంచి ధరల సవరణను రాబోయే సంవత్సరాల్లో పత్తి కనీస మద్దతు ధర పెంపునకు అనుగుణంగా కొనసాగించకపోతే విత్తన కంపెనీలు, విత్తన పెంపకందారులకు నష్టం వాటిల్లడం వల్ల విత్తనోత్పత్తి పత్తి రైతుల విత్తన డిమాండుతో సరిపోలకపోవచ్చు. ప్రభుత్వం తలపెట్టిన విధంగా పత్తి ఉత్పాదకతను పెంచడానికి హై డెన్సిటీ ప్లాంటింగ్ (హెచ్ డిపి) ప్రాచుర్యం పొందాలంటే విత్తనోత్పత్తి ప్రతి సంవత్సరం కనీసం 10% పెరగాలి, ఇది విత్తన కంపెనీలు, విత్తన పెంపకందారులకు మరింత లాభదాయకంగా మార్చడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది.

దేశవ్యాప్తంగా దాదాపు కోటి మందికిపైగా ఉన్న పత్తి రైతులకు తగినంతగా విత్తనాలను సరఫరా చేయడానికి, వస్త్ర పరిశ్రమ వృఎద్ధిని నిర్ధారించడానికి దీనిని పరిగణనలోకి తీసుకోవాలని సీఏసీపీసీఓ నిబంధనల కింద డీఏఎఫ్డబ్ల్యు, వ్యవసాయ మంత్రిత్వశాఖలకు ఎన్ఎస్ఏఐ విజ్ఞప్తి చేస్తోంది.

రాబోయే సవాళ్ల దృఎష్ట్యా, పరిశ్రమ భాగస్వాములతో అర్థవంతమైన చర్చలు జరపాలని, పత్తి సాగులో పెరుగుతున్న ఖర్చులు, డిమాండ్లకు అనుగుణంగా విత్తన ధరలను సర్దుబాటు చేయడానికి తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎన్ఎస్ఏఐ కోరుతోంది. భారత పత్తి విత్తన రంగంలో దీర్ఘకాలిక సుస్థిరతను కాపాడటానికి ప్రభుత్వంతో సహకరించడానికి ఎన్ఎస్ఏఐ కట్టుబడి ఉంది.

# తమ మెగా సర్వీస్ క్యాంపును హైదరాబాద్కు తీసుకొచ్చిన జావా యెజ్డీ మోటర్సైకిల్స్

హైదరాబాద్,మేజర్ న్యూస్: జావా యెజ్డీ మోటర్సైకిల్స్ తమ అత్యంత విజయవంతమైన మెగా సర్వీస్ క్యాంప్ను తెలంగాణలోని హైదరాబాద్కు విస్తరించింది. పలు రాష్ట్రాల వ్యాప్తంగా అనేక విజయవంతమైన సేవా శిబిరాలను నిర్వహించిన తర్వాత, రెండు రోజుల ఈవెంట్ హైదరాబాద్లో మార్చి 18 మరియు మార్చి 19 నుండి జరుగుతుంది, ప్రత్యేకంగా ఈ ప్రాంతంలోని 2019, 2020 మోడల్ల జావా మోటర్సైకిల్ యజమానులకు సేవలు అందించబడతాయి. ఈ సేవా శిబిరాలు 5 ప్రదేశాలలో నిర్వహించబడనున్నాయి.

ఆటోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ - ఉప్పల్, ఉప్పల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్, కే-2, ప్లాట్ నెం 9, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ఏరియా, ఉప్పల్, హైదరాబాద్ 500039 మోటోకల్ట్ - బంజారాహిల్స్ 8-2-293/82, ఎల్/294, రోడ్ నెం. 92, ఎమ్మెల్యే కాలనీ, బంజారా హిల్స్, గౌతమ్ మోటర్ సైకిల్స్ - మలక్పేట్ 16-2-702/ఏ, చర్మాస్ పక్కన, ఆనంద్ నగర్ కాలనీ, మలక్పేట్ బ్రైట్ ఆటోమోటివ్ - కూకటపల్లి 12-5-130/2, మూసాపేట్, ముంబై హైవే రోడ్, హైదరాబాద్. పిన్కోడ్: 500018 (పిల్లర్ నెం.889, మూసాపేట్ మెట్రో స్టేషన్ వెనుక వైపు) కల్ట్ క్లాసిక్ - ప్లాట్ నెం. 74, లుంబిని అవెన్యూ, బయో డైవర్సిటీ రోడ్, గచ్చిబౌలి. ఈ శిబిరంలో భాగంగా, 2019-2020 జావా మోటర్సైకిళ్ల యజమానులు సమగ్ర వాహన తనిఖీకి మరియు ఎంపిక చేసిన విడిభాగాలను ఉచితంగా పొందడానికి అర్హులు. మోతుల్, అమరాన్ మరియు సియట్ టైర్లతో సహా ప్రముఖ ఒరిజినల్ ఎక్విప్మెంట్ సప్లయర్లు కస్టమర్లకు సహాయం చేయడానికి చురుకుగా పాల్గొంటాయి. దీర్ఘకాలిక కస్టమర్ సంతృఎప్తి కోసం నిరంతర నిబద్ధతతో, జావా యెజ్డీ మోటర్సైకిల్స్ , కాంప్లిమెంటరీ పొడిగించిన వారంటీలను అందిస్తోంది. అదనంగా, మార్పిడి విలువను అంచనా వేయడానికి వారి మోటర్సైకిళ్లను అప్గ్రేడ్ చేయడానికి ఆసక్తి ఉన్న యజమానుల కోసం ఒక



నిర్దేశిత జోన్ ఏర్పాటు చేయబడుతుంది. 3,455 జావా మోటర్సైకిళ్లకు సర్వీస్ అందించిన 16 సర్వీస్ క్యాంపుల విజయాన్ని పురస్కరించుకుని, మార్చి చివరి నాటికి దాదాపు 10,000 బైక్లకు సర్వీస్ అందించాలని భావిస్తున్నారు, రాబోయే నెలల్లో బ్రాండ్ బహుళ నగరాల్లో మెగా సర్వీస్ క్యాంప్లను నిర్వహించనుంది. ఈ కార్యక్రమం కస్టమర్ సంతృఎప్తికి ప్రాధాన్యత ఇవ్వడం మరియు అసమానమైన యాజమాన్య అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుందిజావా యెజ్డీ మోటర్సైకిల్స్ యజమానులు తమ స్లాట్లను సమీపంలోని బ్రాండ్ డీలర్షిప్లో రిజర్వ్ చేసుకోమని కోరటం జరుగుతుంది.



### తారక రామ థియేటర్వద్ద రూ.25లక్షల నగదును పట్టుకున్న గోషామహల్ ఎన్నికల అధికారి వి. విక్టర్

అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ఃలోక్సభ ఏన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో గోషామహల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి. విక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం కాచిగూడ చౌరస్తాలోని తారక రామ థియేటర్వద్ద సుల్తాన్బజార్ పోలీసులతోకల్సి వాహనాలను తనిఖీ చేశారు. ఇదిలా ఉండగా క్రిటిక్ ద్విచక్రవాహనంను తనిఖీ చేయగా, అందులో నగదు డబ్బులు ఉండడంతో వాహన యాజమాని అనూప్ సోని వాహనాన్ని స్వాధీనం చేసుకుని,అందులోనున్న రూ.25లక్షల నగదు డబ్బును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

# మోడీని కలవడం అదృష్టం



హైదరాబాద్ మేజర్ న్యూస్: సాధారణ కార్యకర్త గా ఉన్న తనకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారిని స్వయంగా కలవడం అదృఎష్టంగా భావిస్తున్నట్లు సంతోష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నాగిల్లా శ్రీకాంత్ అన్నారు.

## నవి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్ని ప్రవేశపెట్టిన నవి




హైదరాబాద్ మేజర్ న్యూస్ : నవి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్ ని ప్రవేశపెడుతున్నట్లు నవి మ్యూచువల్ ఫండ్ (నవి ఎంఎఫ్) ప్రకటించింది. ఇది, నిఫ్టీ ఐటి ఇండెక్స్ ని రెప్లికేట్ చేసే/ట్రాక్ చేసే ఒక ఓపెన్ ఎండెడ్ ఇండెక్స్ పథకం. నిఫ్టీ ఐటి ఇండెక్స్ అనేది నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో లిస్ట్ అయిన, వాటి ఫ్రీ ఫ్లోట్ మార్కెట్ కాపిటలైజేషన్ ఆధారంగా జరిగిన భారతదేశవు అగ్రస్థాయి ఐటి కంపెనీల కూర్పు. ఇందులో ప్రధాన కంపెనీలైన ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో వంటివికూడా ఉన్నాయి . . నవి వారి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్ అనేది నిఫ్టీ ఐటి ఇండెక్స్ పనితీరుకు సరితూగడానికి, భారతదేశంలో అగ్రశ్రేణి ఐటి కంపెనీల్లో మదుపు చేయడానికి కృఎషి చేస్తుంది. ఎన్ఎఫ్ఓ 2024 మార్చి 22న ముగుస్తుంది. మదుపుదారులు ప్రారంభస్థాయిలో కేవలం రూ. 10 నుంచి ఈ కొత్త ఫండ్ లో మదుపుచేయడం ప్రారంభించవచ్చు.,,, ప్రత్యక్షప్రణాళిక ద్వారా 0.22శాతం టోటల్ ఎక్స్పెన్స్ రేషియో (టిఇఆర్)తో అన్ని ఐటి ఇండెక్స్ ఫండ్స్ లోకీ నవి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్ అతి తక్కువ టిఇఆర్ కలిగివుంది. 2024 ఫిబ్రవరి 29 నాటి ఎఎంఎఫ్ఐ టిఇఆర్ డాటా ప్రకారం, ఇతర ఐటి ఇండెక్స్ ఫండ్స్ తాలూకు సగటు టిఇఆర్ 0.34 శాతం గా వుంది.,,, మొట్టమొదటిసారిగా ఈ విభాగంలో అడుగుపెడుతూ, నవి నిఫ్టీ ఐటి ఇండెక్స్ ఫండ్ ప్రవేశపెడుతున్నందుకు మేం ఎంతో ఆనందిస్తున్నం. సామర్థ్యానికి కట్టుబడుతూ, గణనీయస్థాయి అతితక్కువ ఎక్స్పెన్స్ రేషియోతో మేం ఈ ఫండ్ ని తీర్చిదిద్దేం, ఇందువల్ల దేశంలో అగ్రశ్రేణి ఐటి కంపెనీల్లో మదుపుచేస్తూ, ఈ రంగంలో దీర్ఘకాల ఎదుగుదల్లో భాగమవుతూ గరిష్టంగా ఫలితాల్ని పొందే అవకాశం మదుపుదారులకి కలుగుతుంది అని నవి ప్రతినిధి అన్నారు.,, నిఫ్టీ ఐటి ఇండెక్స్ చారిత్రకంగా చాలా బలమైన పనితీరుని కనబరుస్తోంది, 2024 ఫిబ్రవరి 29 నాటికి చూస్తే, 29.48 శాతం సిఎజిఆర్ (1-సం పనితీరు), 21.49 శాతం (5 సంవత్సరాల పనితీరు), 16.06 శాతం (10 సంవత్సరాల పనితీరు), 23.37 శాతం (15 ఏళ్ళ పనితీరు) కనబరుస్తోంది. గత 12 ఆర్థిక సంవత్సరాల్లో 10 ఏళ్ళు నిఫ్టీ ఇండెక్స్ కన్నా నిఫ్టీ ఐటి ఇండెక్స్ మెరుగైన పనితీరు కనబరిచింది. 2024 ఫిబ్రవర్ 29 నాటికి, నిఫ్టీ ఐటి ఇండెక్స్ లో భాగమైన అగ్రశ్రేణి సంస్థల్లో ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్ సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, విప్రో, ఎల్టిఐమైండ్ ట్రీలుకూడా వున్నాయి.

## గ్లెనెగల్స్ హెల్త్కేర్ ఇండియా క్లినికల్ ఎక్సలెన్స్.. కొత్త పేరు గుర్తింపును ఆవిష్కరించింది



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ హెల్త్కేర్ ప్రొవైడర్లలో ఒకటైన గ్లెనెగల్స్ హెల్త్కేర్ ఇండియా, ముంబై, చెన్నై, బెంగళూరు మరియు హైదరాబాద్లలో ఉన్న తన ఆరు ఆసుపత్రులలో పరివర్తన రీబ్రాండింగ్ చొరవను ప్రకటించింది. ఈ ఆసుపత్రులు ఇప్పుడు హెల్త్కేర్ యొక్క సంతకం అంతర్జాతీయ బ్రాండ్ అయిన 'గ్లెనీగల్స్ హాస్పిటల్స్' యొక్క కొత్త గుర్తింపు క్రింద ఏకీకృఎతమయ్యాయి. ఆసుపత్రి ప్రవేశాలు రిసెప్షన్ ప్రాంతాలతో సహా రిఫష్ చేయబడిన సందర్శకుల టచ్పాయింట్లతో పాటు దాని కొత్త గుర్తింపును ప్రారంభించడం, ఐ ల్ఎచ్ఎచ్ యొక్క ప్రపంచ నైపుణ్యం, ఉత్తమ అభ్యాసాలను అందించడం ద్వారా రోగి-కేంద్రకృఎత సంరక్షణను అందించడం లో గేనిగాల్స్ హెల్త్కేర్ ఇండియా యొక్క అంకిత భావాన్ని ప్రతిబింబిస్తుంది. గ్లెనీగల్స్ హెల్త్కేర్ ఇండియా సిఈఓ అనురాగ్ యాదవ్ జోడించారు ,అత్యాధునిక వైద్య సాంకేతికతలో రీబ్రాండింగ్ నిరంతర పెట్టుబడి కార్యాచరణ నైపుణ్యం, కారుణ్య సంరక్షణ పట్ల మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. మా రోగులు,క్లయింట్లు ప్రపంచ ప్రఖ్యాత వైద్య నివుణులకు సరిపోలని యాక్సెస్ గ్లెనెగల్స్ బ్రాండ్తో పర్యాయపదంగా ఉన్న అసాధారణమైన సంరక్షణ నుండి ప్రయోజనం పొందుతారు. వినూత్నమైన రోగి-కేంద్రకృఎత ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడానికి మా వాగ్దానాన్ని బలోపేతం చేస్తారు. మా లక్ష్యం అంతర్జాతీయ పొత్తులు ప్రత్యేకించి వివిధ స్పెషాలిటీలలో సంక్లిష్టమైన ప్రత్యేకమైన విధానాల లో వైద్య నైపుణ్యం పట్ల స్థిరమైన నిబద్ధతతో బలపడింది. ఈ రోగి-మొదటి విధానం గ్లెనెగల్స్ హెల్త్కేర్ ఇండియాను మేము సేవ చేసే వారికి విశ్వసనీయమైన సురక్షితమైన స్వర్గధామంగా నిర్వచిస్తుంది అని తెలిపారు.